



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 82 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : శ్రీకాకుళం ఆదివారం 5 ఏప్రిల్ 2026 వెల : 5/-రూ ॥
VOLUME :1 ISSUE : 82 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : SRIKAKULAM SUN 5 APRIL 2026 PRICE : 5/- RS
Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి

- కేంద్ర మంత్రి కుమారస్వామికి అండగా ఉండాలని లోకేశ్ పిలుపు
- విశాఖ ఉక్కును కాపాడింది ఆయనేనని ప్రశంస
- కర్ణాటకలో సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీ మంత్రి
- రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశా ఖ మంత్రి హెచ్.డి. కుమార స్వామికి మనమందరం అండగా నిలవాలని ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కుమారస్వామి కాపాడారని, ఆయన కేంద్ర మంత్రిగా ఉండటం మన అదృష్టమని లోకేశ్ అన్నారు. కుమారస్వామికి

మిగతా 2లో




## అమరావతి పనుల్లో వేగం పెంచండి..
# గడువులో రాజీ లేదు

- రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష
- రూ.57,821 కోట్లతో పనులు... వేగం పెంచాలని అధికారులకు సీఎం ఆదేశం
- గడువు విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- ఇది కాంట్రాక్ట్ కాదు, చరిత్రలో భాగస్వామ్యం అవుతున్నారన్న సీఎం
- మానవ వనరులను పెంచుకోవాలని నిర్మాణ సంస్థలకు కీలక సూచన

పెన్ పవర్ డెస్క్:అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం రాజధాని నిర్మాణ పనులపై మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో ఉన్న రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మౌలిక వసతులతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణంపై చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన పనులను తిరిగి ప్రారంభించే క్రమంలో ఎదురైన సవాళ్లను, పెరిగిన

మిగతా 2లో



## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...
### బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్

- నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసిన ఈసీ
- రెండు రోజుల క్రితం అమిత్ షా రోడ్ షోలో ఉద్రిక్తత
- బీజేపీ ఫిర్యాదు నేపథ్యంలో చర్యలు తీసుకున్న ఈసీ

మిగతా 2లో



## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

- కేరళలో ఎన్నికల ప్రచారం
- ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ప్రధాని మోదీ
- సినిమాలపై కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపణ
- 'ది కేరళ స్టోరీ', 'కశ్మీర్ ఫైల్స్', 'ధురందర్' చిత్రాల ప్రస్తావన
- సీఏఏ, యూసీసీలపై కూడా అబద్ధాలు వ్యాప్తి చేశారని విమర్శ

మిగతా 2లో

## వైసీపీ దృష్టిలో అమరావతి శాసన రాజధాని మాత్రమే



- అమరావతిపై వైసీపీ వైఖరిని స్పష్టం చేసిన బొత్స
- అమరావతి కోసం రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్న
- అమరావతిని వేగంగా పూర్తి చేయకపోతే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచిస్తామని హెచ్చరిక


మిగతా 2లో

# గీత దాటితే సస్పెన్షన్ తప్పదు
### ఎమ్మెల్యే అరవిందబాబుపై చంద్రబాబు సీరియస్

- పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో అరవిందబాబు రచ్చ
- తాను సిఫారసు చేసిన వ్యక్తిని జిల్లా పోలీస్ సెల్ న్యాయ సలహాదారుగా ఎందుకు ఆమోదించలేదని ప్రశ్న
- ఎస్పీ వివరణ ఇచ్చినా తగ్గని అరవిందబాబు
- క్రమశిక్షణ ఉల్లంఘిస్తే సస్పెండ్ చేస్తానన్న చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే... నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు పల్నాడు ఎస్పీ కార్యాలయంలో దాదాపు 10 గంటల పాటు బైఠాయించడం వివాదానికి కేంద్రబిందువైంది. జిల్లా పోలీస్ సెల్ న్యాయ సలహాదారుగా తాను సిఫారసు చేసిన రామినేని ప్రసాద్ పేరును ఎందుకు ఆమోదించలేదని ఎస్పీ బి.కృష్ణారావును అరవిందబాబు నిలదీశారు. ఎస్పీ వివరణ ఇచ్చినా వినకుండా, నియామక ఉత్తర్వుల కాపీ చేతికి వచ్చేవరకు కదిలేది లేదని ఎస్పీ ఛాంబర్‌లోనే కూర్చున్నారు.

మిగతా 2లో





### అమరావతి అంటే అప్పు కాదు...
## 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర

- భూకబ్జాలు, అవినీతికి వైసీపీనే బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శ
- రాజధానిపై వైసీపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపణ
- రుషికొండ, అమరావతి నిర్మాణ ఖర్చులపై చర్చకు రావాలని సవాల్
- పార్లమెంట్ చట్టంతో అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత లభించిందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:అమరావతి రాజధాని అప్పుల కుప్ప కాదని, అది 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర అని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. భూక బ్జాలు, అవినీతికి వైసీపీనే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని

మిగతా 2లో

## బీఆర్ నాయుడిని తొలగించాలని రోజా, భూమన డిమాండ్


- టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు
- ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అపశ్రుతులు జరుగుతున్నాయన్న భూమన
- నాయుడుపై చర్యలు తీసుకోకపోవడం చంద్రబాబు చేతగానితనమన్న రోజా
- లడ్డూ విషయంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలని సిట్ నివేదికలో తేలిందని వ్యాఖ్య



మిగతా 2లో

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది
### ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

- హర్మూజ్ జలసంధిని మూసివేయవద్దని ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- 48 గంటల్లో నరకం చూపిస్తామని, 20 రెట్ల బలంతో దాడి చేస్తామని స్పష్టీకరణ
- ప్రపంచ చమురు సరఫరాపై ప్రభావంతో పెరుగుతున్న గ్యాస్ ధరలు
- అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో తాజా పరిణామాలు



పెన్ పవర్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని మూసివేసే ప్రయత్నం చేస్తే కేవలం 48 గంటల్లో ప్రళయం తప్పదని, నరకం చూపిస్తామని అల్టిమేటం ఇచ్చారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు.ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి ద్వారా సరఫరాను అడ్డుకుంటే, అమెరికా 20 రెట్లు ఎక్కువ బలంతో ప్రతిదాడి చేస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే ఇరాన్ చర్యల

మిగతా 2లో

# ఇరాన్‌పై ఆగని దాడులు..
## శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చీ

- యుద్ధానికి శాశ్వత ముగింపు కావాలన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- చర్చలకు నిరాకరించినట్టు వస్తున్న వార్తలను ఖండన
- టెహ్రాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు
- ఇరాన్ పెట్రోకెమికల్ కంపెనీలపై దాడిలో పలువురికి గాయాలు
- రెండు అమెరికా యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:అమెరికాతో చర్చలకు ఇరాన్ నిరాకరించిందంటూ వస్తున్న వార్తలను ఆ దేశం ఖండించింది. చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని, అయితే తమపై బలవంతంగా రుద్దిన ఈ యుద్ధానికి శాశ్వత ముగింపు పలకడమే తమ ప్రధాన

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# రాహుల్ గౌరవంగా తప్పుకోవడమే మంచిదా!?

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష సభ్యుడు రాహుల్‌గాంధీ.. గౌరవంగా పార్టీ పదవుల నుంచి తప్పు కోవడమే మంచిదా? ఆయన మౌనంగా ఉండడమే బెటరా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. దాదాపు మూడు ఎన్నికలుగా పార్టీని గెలిపించుకోలేక పోతున్న వైనంతోపాటు.. ఆయన వ్యవహరిస్తున్న తీరు కూడా.. పార్టీలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా కేంద్రంలోని బీజేపీని టార్గెట్ చేసే విషయంలోనూ ఆయన వెనుకబడుతున్నారు. ఈ పరిణామాలు.. పార్టీలో తీవ్ర అసంతృప్తికి, వ్యతిరేక ధోరణికి కూడా దారితీస్తున్నాయి. రాహుల్‌పై గత కొన్నాళ్లుగా సీనియర్లు అసంతృప్తితోనే ఉన్నారు. పార్టీ కాదన్నా.. ఔనన్నా ఇది నిజం. ప్రస్తుత ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఈఅసంతృప్తి పరోక్షంగా పార్టీని దెబ్బతీసేలా వ్యవహరించేలా చేస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కనీస పరువు నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ అల్లాడుతోంది. ఈ క్రమంలో నాయకులు కూడా ఐక్యంగా ఉండాలి.కానీ, దీనికి భిన్నమైన వైఖరితో సీనియర్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల వేళ పనిగట్టుకుని పొరుగు పార్టీ బీజేపీని భుజాన మోస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీని పరోక్షంగా ఆకాశానికి ఎత్తేస్తున్నారు. పశ్చిమాసి యాలో నెలకొన్న యుద్ధం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని.. ముఖ్యంగా అమెరికా కనుసన్నల్లో మోడీ పాలన సాగిస్తున్నారని.. రాహుల్‌గాంధీ పార్లమెంటులోనూ బయట కూడా విమర్శలు గుప్పిస్తున్నారు.అయితే.. దీనికి భిన్నంగా పార్టీ సీనియర్లు పలువురు... మోడీని మెచ్చుకుంటున్నారు. మోడీ చాలా స్థితః ప్రజ్ఞతతో వ్యవహరిస్తున్నారని.. అందుకే ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా.. భారత్‌లో మాత్రం దానికి భిన్నంగా చమురు, గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవని.. బీజేపీ నాయకుల కంటే కూడా.. ఎక్కువగా కాంగ్రెస్ సీనియర్లు ఎక్స్ వేదికగా మోడీని కొనియాడేస్తున్నారు. ఈ ప్రభావం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై పడే అవకాశం కనిపిస్తోంది.

**రాహుల్‌పైనే రచ్చ!**

అయితే.. ఈ కారణాల నేపథ్యంలో రాహుల్ ఎందుకు మౌనంగా ఉండాలన్నది ప్రశ్న. ఎందుకంటే.. సీని యర్లకు, రాహుల్ గాంధీకి మధ్య భారీ గ్యాప్ పెరుగుతోంది. ఇది ఎన్నికల వేళ మరింత ఎక్కువగా ఉంటోం ది. కేవలం రాహుల్‌పై ఉన్న అక్కసుతోనే.. సీనియర్లు యూటర్న్ తీసుకుంటున్నారన్నది వాస్తవం. అందుకే మరికొందరు నాయకులు రాహుల్ గౌరవంగా తప్పుకోకపోతే.. పార్టీ మరింతగా నష్టపోతుందని వ్యాఖ్యానిస్తున్నారు.

# అమరావతి పనుల్లో వేగం పెంచండి..
# గడువులో రాజీ లేదు

- మొదటి పేజి తరువాయి

నిర్మాణ వ్యయాన్ని అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులు అప్పగించిన తీరును అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడు తూ... "రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ కాదు. ఈ బృహత్కార్యంలో పాలుపంచుకుంటున్న మీరంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు. ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు, కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు" అని అన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి 'ఫ్యూచర్ సిటీ'గా నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో సాకారం చేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణ సంస్థ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు, నెలవారీ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఎంత మంది కార్మికులు, ఎంత యంత్ర సామగ్రి అవసరం, ప్రస్తుతం ఎంత వాడుతున్నారనే వివరాలను ఆరా తీశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పూర్తి చేయాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యత, వ్యయ నియంత్రణ, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక టెక్నాలజీ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పనుల పూర్తి కోసం అవసరమైతే మానవ వనరులను పెంచుకోవాలని, ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## వైసీపీ దృష్టిలో అమరావతి శాసన రాజధాని మాత్రమే

అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వైఖరిని బొత్స సత్యనారాయణ మరోసారి స్పష్టం చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపినప్పటికీ... వైసీపీ మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. తాజాగా బొత్స మాట్లాడుతూ... అమరావతి తమకు కేవలం శాసన రాజధాని మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తద్వారా 'మూడు రాజధానుల' విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కేవలం అమరావతి కోసమే రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. ఇంత భారీ మొత్తాన్ని ఒకే చోట వెచ్చించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కేవలం రాజధాని అభివృద్ధి పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం వేగంగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో తాము ప్రత్యామ్నాయ మార్గాల గురించి ఆలోచించాల్సి ఉంటుందని హెచ్చరించారు.గత వైసీపీ ప్రభుత్వం వికేంద్రీకరణ పేరుతో అమరావతి,

విశాఖపట్నం, కర్నూలులను మూడు రాజధానులుగా ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించేందుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత సాధించడంతో పాటు, పనులను వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో బొత్స చేసిన వ్యాఖ్యలు వైసీపీ తన పాత వైఖరికే కట్టుబడి ఉందనే సంకేతాలను ఇస్తున్నాయి.

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది

- మొదటి పేజి తరువాయి

వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరిగాయి."ఇక ఆలస్యం కాకముందే ఓ ఒప్పందానికి రండి" అంటూ ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. యుద్ధం నాలుగో వారానికి చేరిన నేపథ్యంలో, అవసరమైతే ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లపై కూడా దాడి చేస్తామని ట్రంప్ గతంలో బెదిరించారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికా తీసుకోదని, చమురు అవసరమైన దేశాలు తమ నౌకలను తామే రక్షించుకోవాలని లేదా అమెరికా నుంచి చమురు కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ట్రంప్ హెచ్చరికలతో అంతర్జాతీయంగా

ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. యుద్ధం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న ఇరాన్ చమురు ఎగుమతులపై ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమరావతి అంటే అప్పు కాదు... 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర

- మొదటి పేజి తరువాయి

ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్, వైసీపీ నేతల తీరును ఎండగట్టారు. తాడేపల్లి ప్యాలెస్ పెత్తందారుడి అవినీతిని కప్పిపుచ్చి, ఆ పాపాన్ని చంద్రబాబుకు అంటగట్టాలని సజ్జల రామకృష్ణారెడ్డి అండ్ కో ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

**రాజధానిపై వైసీపీలో గందరగోళం**

అమరావతి అంశాన్ని వైసీపీ నేతలు ఒక మ్యూజికల్ చైర్ గేమ్‌గా మార్చేశారని బుద్ధా వెంకన్న విమర్శించారు. ఒకవైపు సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి వద్దు అంటుంటే, మరోవైపు బొత్స సత్యనారాయణ రాజధానిని పూర్తి చేయాలని అంటారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి మూడు రాజధానులు, మెంటల్ గన్ అంటూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని, ఒక విధానమంటూ లేని పార్టీ వైసీపీ అని దుయ్యబట్టారు. అమరావతిపై విషం చిమ్మడం అంటే రాష్ట్ర యువత భవిష్యత్తుపై దాడి చేయడమేనని ఆయన హెచ్చరించారు.

**అమరావతి అప్పు కాదు.. రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్**

రాజధాని ఖర్చు ప్రజలపై పడుతుందంటూ సజ్జల చెబుతున్నది అతిపెద్ద డ్రామా అని వెంకన్న కొట్టిపారేశారు. "అమరావతి కోసం రైతులు ఇచ్చిన భూముల విలువ సుమారు రూ. 3 లక్షల కోట్లు. నాడు చంద్రబాబు హైదరాబాద్‌లో ఎకరం లక్ష రూపాయల భూమిని రూ. 150 కోట్లకు ఎలా చేర్చారో, అమరావతిని కూడా అదే స్థాయి గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడి మిగులు భూముల ద్వారా వచ్చే నిధులతో రాజధానిని నిర్మించడమే కాకుండా, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చు. ప్రభుత్వ నిధులతో పనిలేకుండా సంపద సృష్టించే మ్యాజిక్ అమరావతి సొంతం" అని ఆయన వివరించారు.

**భూకబ్జాలపై మాట్లాడేందుకు వైసీపీకు అర్హత లేదు**

భూముల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నేతలకు లేదని బుద్ధా వెంకన్న అన్నారు. చంద్రబాబు 500 ఎకరాలతో ఐటీ రంగాన్ని తెచ్చి 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే, జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 5.30 లక్షల ఎకరాల భూములను కబ్జా చేసి ఒక్క ఉద్యోగమైనా ఇవ్వలేదని ఆరోపించారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు 8,000 ఎకరాలు, ఇడుపులపాయలో 600 ఎకరాల అసైన్డ్ భూములు, కడప, స్వర్ణముఖి ఫారెస్ట్ భూములను వైకాపా నేతలు కబ్జా చేశారని ఆయన ఆరోపణలు చేశారు. కబ్జా సంస్కృతి వైసీపీది అయితే, కల్పతరువు లాంటి అభివృద్ధి సంస్కృతి టీడీపీదని స్పష్టం చేశారు.

**నిర్మాణ ఖర్చులపై చర్చకు సిద్ధమా?**

జగన్ రెడ్డి తన విలాసం కోసం రుషికొండలో పర్యావరణాన్ని నాశనం చేసి, చదరపు అడుగుకు రూ.35,000 ఖర్చుతో రెండంతస్తుల

భవనం కట్టారని, అదే అమరావతిలో 50 అంతస్తుల భవనాన్ని చదరపు అడుగుకు కేవలం రూ.6,000తో నిర్మిస్తుంటే బురదజల్లుతారా అని ప్రశ్నించారు. రుషికొండ ప్యాలెస్, అమరావతి నిర్మాణ ఖర్చులపై చర్చకు వైకాపా నేతలు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు.

**రాజధానికి సంపూర్ణ చట్టబద్ధత**

ఇన్నాళ్లు రాజధానికి చట్టబద్ధత లేదని మాట్లాడటం వైసీపీ నేతల అవగాహనారాహిత్యానికి నిదర్శనమని వెంకన్న అన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులతో పాటు ఇప్పుడు పార్లమెంట్ చట్టం ద్వారా అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత లభించిందని తెలిపారు. ఇది పెట్టుబడిదారుల్లో కొండంత విశ్వాసాన్ని నింపిందని, 175 నియోజకవర్గాల యువతకు కల్పతరువుగా మారుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టే జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని, చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం జరిగి తీరుతుందని బుద్ధా వెంకన్న ధీమా వ్యక్తం చేశారు.

## బీఆర్ నాయుడిని తొలగించాలని
# రోజా, భూమన డిమాండ్

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడును తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నేతలు నిరసనలు ఉధృతం చేశారు. అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రత్యేక పూజలు నిర్వహించి, కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తిరుమలలో అనేక వివాదాలు, అపశ్రుతులు చోటుచేసుకుంటున్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ నాయుడు వ్యవహారశైలి వల్ల కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని మండిపడ్డారు. ఆయనను చైర్మన్ పదవి నుంచి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను లక్ష్యంగా చేసుకుని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "బీఆర్ నాయుడుపై చర్యలు తీసుకోలేకపోవడం చంద్రబాబు చేతగానితనం. తమ వ్యక్తిగత విషయాలను ఎక్కడ బయటపెడతారో అని లోకేశ్, చంద్రబాబు భయపడుతున్నారా?" అని ప్రశ్నించారు. "లడ్డూ నెయ్యి విషయంలో ఏమీ లేకపోయినా మెట్లు కడిగిన పవన్ కల్యాణ్... ఇప్పుడు బీఆర్ నాయుడు వ్యవహారంలో ఎలాంటి 'ప్రోక్షణ' చేస్తారు? దీనిపై ఎందుకు స్పందించడం లేదు?" అని నిలదీశారు. లడ్డూ విషయంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలని సిట్ నివేదికలో తేలిందని... కాబట్టి చంద్రబాబు అలిపిరి వద్ద సాష్టాంగ నమస్కారం చేసి హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. రెండు రోజుల క్రితం అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని భవానీపూర్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.దీనితో బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని కోరింది. ఆయన నివేదిక సమర్పించడంతో దాని ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యులను చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్నది. అధికారులు శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొంది.కాగా, భవానీపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. ఆమెపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి బరిలోకి దిగారు. దీనితో ఈ నియోజకవర్గం కీలకంగా మారింది. ఇక్కడ మమతా బెనర్జీని ఓడించాలని బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్ష పార్టీలు 'ధురంధర్', 'ది కేరళ స్టోరీ', 'ది కశ్మీర్ ఫైల్స్' వంటి సినిమాలతో పాటు పలు అంశాలపై ఉద్దేశపూర్వకంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన బహిరంగంగా ఆరోపించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఒక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. "కాంగ్రెస్, యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ పార్టీలు ప్రతి విషయంలోనూ అబద్ధాలు చెబుతాయి. అది వారి నైజంగా మారింది. దేశాన్ని తప్పుదోవ పట్టించడమే వారి స్వభావం" అని అన్నారు. సినిమాల విషయంలోనూ ప్రతిపక్షాలు ఇదే తీరును ప్రదర్శిస్తున్నాయని ఆయన విమర్శించారు. "అబద్ధాలు చెప్పడంలో వారు నిపుణులు. 'ది కేరళ స్టోరీ' వచ్చినప్పుడు అదంతా అబద్ధం అన్నారు. 'ది కశ్మీర్ ఫైల్స్' వచ్చినప్పుడు కూడా అదే మాట అన్నారు. ఇప్పుడు 'ధురంధర్' సినిమా విషయంలోనూ అబద్ధమని ప్రచారం చేస్తున్నారు" అని ప్రధాని పేర్కొన్నారు. గతంలో సీఏఏ చట్టం తెచ్చినప్పుడు కూడా దేశవ్యాప్తంగా ఎన్నో అబద్ధాలు ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు ఆ చట్టం అమల్లోకి వచ్చినా దేశానికి ఎలాంటి నష్టం జరగలేదని మోదీ గుర్తుచేశారు. "యూసీసీ, ఎఫ్‌సీఆర్‌ఏ వంటి అంశాల్లోనూ వారు అవే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. గోవాలో దశాబ్దాలుగా యూసీసీ అమల్లో ఉంది. అబద్ధాలు వ్యాప్తి చేయడమే వారి వ్యాపారం" అని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్', వివేక్ అగ్నిహోత్రి రూపొందించిన 'ది కశ్మీర్ ఫైల్స్', సుదీప్తో సేన్ డైరెక్ట్ చేసిన 'ది కేరళ స్టోరీ' చిత్రాలు వాటి కథావస్తువుల కారణంగా రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, కశ్మీరీ పండిట్ల వలస, కేరళ యువతుల ఉగ్రవాద రిక్రూట్‌మెంట్ వంటి అంశాలపై ఈ సినిమాలు తెరకెక్కాయి.

## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి

- మొదటి పేజి తరువాయి

ఎప్పుడూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.కర్ణాటకలోని సింధనూరు హోసళ్లీ క్యాంపులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను శనివారం లోకేశ్ ప్రారంభించారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఆయన కొనియాడారు. దేశం కోసం సైనికులు చేస్తున్న ప్రాణత్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

## గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

- మొదటి పేజి తరువాయి

మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఎమ్మెల్యే తన పంతం వీడకపోవడం చర్చనీయాంశమైంది.

ఈ వ్యవహారంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ గౌరవాన్ని పణంగా పెట్టేది లేదు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే పునరాలోచన లేకుండా సస్పెండ్ చేస్తా. రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారా? లేక ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారా? మీరే తేల్చుకోవాలి" అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తేవడం, కార్యాలయాల్లో బైఠాయించడం వంటి చర్యలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయని, ఇలాంటి వాటిని భరించే ప్రసక్తే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఇరాన్‌పై ఆగని దాడులు.. శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చి

- మొదటి పేజి తరువాయి

లక్ష్యమని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి శనివారం స్పష్టం చేశారు. అమెరికా మీడియా తమ వైఖరిని తప్పుగా చిత్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు.పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్‌లో అమెరికా అధికారులతో జరిగే చర్చలకు ఇరాన్ హాజరుకావడం లేదని వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. ఈ కథనాన్ని ఖండిస్తూ అరాఘ్చి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఒక ప్రకటన విడుదల చేశారు. "చర్చల కోసం ఇస్లామాబాద్ వెళ్లడానికి మేము ఎప్పుడూ నిరాకరించలేదు. మధ్యవర్తిత్వ ప్రయత్నాల కోసం పాకిస్థాన్‌కు మేం కృతజ్ఞతలు తెలుపుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 28న టెహ్రాన్‌తో పాటు ఇతర ఇరాన్ నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఈ దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖొమైనీ మరణించారు. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేస్తోంది."మాపై రుద్దిన ఈ చట్టవిరుద్ధమైన యుద్ధానికి శాశ్వతమైన, నిశ్చయాత్మకమైన ముగింపు పలికే నిబంధనలే మాకు ముఖ్యం" అని అరాఘ్చి తన ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ కన్నా, యుద్ధాన్ని పూర్తిగా ఆపే ఒప్పందంపైనే తమ దృష్టి ఉందని ఆయన పరోక్షంగా తేల్చిచెప్పారు.

# పాలీసెట్--2026 అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ప్రారంభం





**కంచరపాలెం,ఏప్రిల్ 4: (పెన్ పవర)**పాలీసెట్--2026 ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకున్న విద్యార్థుల కోసం కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వి. రమణ ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించగా, 300 మందికి పైగా విద్యార్థులు శిక్షణా తరగతులకు హాజరయ్యారు. ముందుగా కళాశాలను సంప్రదించిన తొలి 300 మంది అభ్యర్థులకు మాత్రమే ఈ అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే పాలీసెట్--2026లో 1000లోపు ర్యాంకు సాధించే ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు.

కళాశాల జనరల్ శాఖాధిపతి మరియు కోచింగ్ తరగతుల సమన్వయకర్త డా. పి. ఎం. బాషా మాట్లాడుతూ, విద్యార్థులు సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో తరగతులకు హాజరు కావాలని సూచించారు. సందేహాలను వెంటనే అధ్యాపకులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీన మోడల్ గ్రాండ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల అధ్యాపకులు, పరిపాలనాధికారి మరియు కార్యాలయ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మాకవరం సర్పంచ్ గంగాధర్ కు ఘన సన్మానం

**సర్పంచ్ సేవలను కొనియాడిన పంచాయతీ వాసులు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 04.** అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల మాకవరం పంచాయతీ సర్పంచ్ వంతల గంగాధర్ కు పంచాయతీ వాసులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సర కాలంలో సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టి పంచాయతీ పరిధి గ్రామాలలో మంచినీటి సౌకర్యం, సిసి రోడ్లు, డ్రైనేజీలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రతినిత్యం పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకు అంకితమయ్యారని, ప్రజల వెన్నంటూ ఉండి ప్రజల కష్టం తెలుసుకొని కష్టంలో తోడునీడగా మెలిగారని పలువురు కొనియాడారు. అనంతరం సన్మాన సభకు ఉద్దేశించి సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకం పెట్టుకొని సర్పంచ్ గా గెలిపించి పంచాయతీ ప్రజలకు సేవ చేసుకొని భాగ్యం కల్పించారని, అలాగే పంచాయతీ అభివృద్ధికి, సహకరించిన గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులకు అనాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసేవ చేయడం ఓ అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అర్జున్, డంబ్రు, ప్రసాద్, సమూ, రామచందర్, రామదాసు, ఉమా శంకర్, రాజు, రాజేష్, పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖలో బడ్జెట్ అవగాహన సదస్సు:





**సమగ్ర అభివృద్ధికి 2026-27 బడ్జెట్ బలమైన పునాది గణబాబు**

**ములగాడ, పెన్ పవర్, ఏప్రిల్ 04 :** రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రూపొందిం చిన 2026-27 వార్షిక బడ్జెట్ రాష్ట్రానికి దిశా నిర్దేశకంగా నిలుస్తుందని విశాఖ పశ్చిమ నియో జకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తుందని అన్నారు.బడ్జెట్ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గణ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఆయా ఏ పి యు ఎఫ్ ఐ డి సి డైరెక్టర్ అంగ ప్రశాంతి కూడా పాల్గొని బడ్జెట్ ముఖ్యాంశాలను వివరించారు.ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఇప్పటి బడ్జెట్ కేవలం పన్నుల పెంపు చర్చలకే పరిమితం కాకుండా, రాష్ట్ర ఆదాయ మార్గాల విస్తరణకు దారితీసే దూరదృష్టి పథకంగా రూపొందించబడిందని చెప్పారు. సంక్షేమం మరియు అభివృద్ధి మధ్య సమతౌల్యాన్ని సాధించే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని తెలిపారు.రాష్ట్ర ఆదాయ వనరులు గణనీయంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా మైనింగ్, అటవీ మరియు ఇతర రంగాల ద్వారా ఆదాయం పెరుగుతోందని వివరించారు. గతంతో పోలిస్తే వడ్డీ రేట్లు తగ్గు ముఖం పట్టాయని, భవిష్యత్తులో మరింత తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.పారిశ్రామికాభివృద్ధి దిశగా వంటి అంతర్జాతీయ, జాతీయ స్థాయి సంస్థలు రాష్ట్రా నికి వస్తున్నాయని తెలిపారు. ఇవి విదేశీ పెట్టుబడులను ఎఫ్ డి ఐ పెంచడంతో పాటు ఉపాధి అవకాశాలను విస్తరించనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.విశాఖపట్నాన్ని ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వా లు కలిసి పనిచేస్తున్నాయని, సహకారంతో విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి జరుగు తోందని చెప్పారు. దీని ప్రభావం సమీప జిల్లా లపై కూడా పడుతుందని వివరించారు.

వ్యవ నసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లకు ప్రాధాన్యత ఇస్తూ, వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అలాగే రోడ్లు, విమానాశ్రయాలు, లాజిస్టిక్స్ వంటి మౌలిక వసతులపై పెట్టుబడులు రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడతాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సీఎస్ఓ జె. మాధవి, జోనల్ కమిషనర్ హేమావతి, తహసీల్దార్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



# టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడును వెంటనే పదవి నుంచి తొలగించాలి

**- మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఏప్రిల్ 04 :** టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడును వెంటనే తొలగించాలంటూ మాజీ డిప్యూటీ సిఎం పాముల పుష్పశ్రీవాణి డిమాండ్ చేసారు. పరాయి మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు పక్కా ఆధారాలతో బయటకు వచ్చినప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనను వెనకేసుకుని రావడం సిగ్గుచేటని ఆమే విమర్శించారు. కురుపాం మండలం కస్పా గదబవలస గ్రామంలోని వెంకటేశ్వర స్వామిని పుష్పశ్రీవాణి భర్త పరీక్షిత్ రాజులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టి.టి.డి చైర్మన్ బి.ఆర్ నాయుడును తొలగించాలని ప్ల కార్డులు పట్టుకుని వైసీపీ శ్రేణులతో కలసి నిరసన తెలియజేసారు. తిరుమల దేవస్థానం చైర్మన్ పదవికి బి ఆర్ నాయుడు అపవిత్రం చేశారని, చైర్మన్ పదవి నుండి తక్షణమే ఆయనను తొలగించాలంటూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సర్వేశ్వరరావు జయంతిలో వేడుకలో టీడీపీ నేతలు



- కిడారి సర్వేశ్వరరావు ఘాటు వద్ద ఘన నివాళి.
- ముంచంగిపుట్టు టీడీపీ నాయకులు

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 04.** అల్లూరి సీతారామరాజు జిల్లా, కేంద్రం పాడేరులో కిడారి ఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, దివంగత కిడారి సర్వేశ్వరరావు 54వ జయంతి వేడుకలు పురస్కరించుకుని పూల మాలలు వేసి ముంచంగిపుట్టు టీడీపీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శనివారం ముంచంగిపుట్టు మండల ప్రధాన కార్యదర్శి కొంతెరి జగన్నాథ్ మాట్లాడుతూ.. గిరిజన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నేత సర్వేశ్వరరావు అని, ప్రజా సేవలో గొప్ప ప్రజానాయకుడు కిడారి సర్వేశ్వరరావు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. తన ఆత్మకి శాంతి చేకూరాలని, కిడారి ఆశయా సాధనకై కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల టీడీపీ మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్ రత్న, క్లస్టర్ ఇంచార్జ్ ఎం చిన్ని, పంచాయతీ అధ్యక్షులు ఎం బీమన్న, సి గోపాలం, బూత్ ఇంచార్జ్ సహాదేవ్ నాయకులు మధు, మల్లేష్, కె లైకోన్, సి హెచ్ బాబూజీ, జె రమో అభిమానులు పాల్గొన్నారు.

# 10 లక్షల విలువైన గంజాయి పట్టివేత



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఏప్రిల్ 04 :** ఎల్.కోట మండలం, రంగరాయపురం జంక్షన్ వద్ద శనివారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టిగా, ఒడిస్సా నుండి విశాఖపట్నంకు కారులో 10లక్షల విలువ గల 55 కిలోల గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టికున్నారు. పట్టుబడిన ముగ్గురు నిందితులు గంజాయిని ఒడిస్సా రాష్ట్రంలో కొనుగోలు చేసి విశాఖపట్నం తరలిస్తున్నట్టుగా గుర్తించామని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 25 ప్యాకెట్లలోగల 55 కిలోల గంజాయిని, ఒక కారు, మూడు సెల్ ఫోన్లు మరియు ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నామని, నిందుతులు (ఎ1) అల్లూరి సీతారామరాజు జిల్లా, అరుకు మండలం, బోసుబెడ్డ గ్రామానికి చెందిన సోనై రాజబాబు (34సం.) కాగా (ఎ2) ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా, పాడువ మండలం, హట్టగూడ గ్రామానికి చెందిన నంజయ్ హంతల్ (46 సం.), (ఎ3) ఒడిస్సా రాష్ట్రం, పూరి జిల్లా, తలజంగా, మధుబనబాలియ గ్రామానికి చెందిన సంజీబ్ కుమార్ మహంతి (40సం.)లను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ దామోదర్ తెలిపారు. వీరిలో (ఎ-1) రాజబాబుపై పెందుర్తి, గాజువాక, అరుకు పోలీసు స్టేషన్లలో గంజాయి కేసులు ఉన్నట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. అరెస్టు కాబడిన నిందితులను రిమాండుకి తరలిస్తున్నామని, వీరిపై ఫైనాన్సియల్ ఇన్విస్టిగేషను, పిట్ ఎన్.డి.పి.ఎస్. చట్టం ప్రకారం దర్యాప్తు చేస్తామని, పి.డి.చట్టంను కూడా ప్రయోగిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసామని, గంజాయి అక్రమ రవాణకు కారకులైన, బాధ్యులైన ఒడిస్సాకు చెందిన పింకూ, దాదా అనే మరో ఇద్దరు నిందితులుగా గుర్తించామని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.




# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఏప్రిల్ 04:**జిల్లాలో ఓటరు జాబితా నాణ్యతను పెంచేందుకు చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) - 2026' ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో, వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, ఈఆర్వోలు ఏఈఆర్వోలు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 4వ తేదీ నాటికి జిల్లాలో 54.49 శాతం మ్యాపింగ్ మాత్రమే పూర్తయిందని, మిగిలిన పనిని సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా 21 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా, 2002 నాటి రికార్డులను ప్రస్తుత ఓటర్ల వివరాలతో శాస్త్రీయంగా సరిపోల్చాలని కలెక్టర్ ఆదేశించారు. జాబితాలో పొరపాట్లకు తావులేకుండా ఉండేందుకు.. చనిపోయిన వారు, శాశ్వతంగా వలస వెళ్ళిన వారు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉన్న వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం తొలగించి ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రతి ఓటరు వివరాలను పక్కాగా ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. నరసన్నపేట నియోజకవర్గం 62.49 శాతంతో మ్యాపింగ్‌లో ముందు వరుసలో ఉందని, తక్కువ పురోగతి ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈఆర్ఓలకు దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, ఆర్డీవోలు సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, అప్పలరాజు, సీ సెక్షన్



సూపరింటెండెంట్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజధాని అమరావతిని పార్లమెంట్ లో ఆమోదం తో కూటమి నాయకులు సంబరాలు






**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 04:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఆమోదిస్తూ దేశ పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించడం హర్షణీయమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ల కృషి ఫలించింది కూటమి పాలన అద్భుతంగా కొనసాగుతుంది 65వ వార్డు టీడీపీ, జనసేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. అమరావతి రాష్ట్ర రాజధానిగా పార్లమెంట్ ఆమోదం పొందిన శుభ సందర్భంగా వార్డ్ అధ్యక్షుడు రట్టి వాసు అధ్యక్షతన 65వ వార్డులో కాకతీయ ఎన్టీఆర్ కోడలి జంక్షన్లో ఎన్టీఆర్ విగ్రహానికి 65వ వార్డు మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు, వార్డ్ జనసేన ఇన్చార్జ్ రొయ్య రత్నం, వార్డ్ తెదేపా సీనియర్ నాయకుడు బైపిల్లి గాంధీ , అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ అంగకృష్ణ, వార్డు ఉపాధ్యక్షుడు పాటిబల్ల శివ శాస్త్రి, బిజెపి వార్డ్ ఇంచార్జ్ రంజిత్, వార్డ్ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ రాజు, వార్డు మహిళా అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొండ మంగ,కొట్ని శ్రీలక్ష్మి, జయంతి చౌదరి,వార్డు ఎల్లమ్మ సంఘ అధ్యక్షుడు నక్క భాస్కరరావు, సింగంపల్లి దేవుడు, కొయ్యగురుమూర్తి.రేఖ ,సత్తిబాబు.పూలమాల వేసి మందు గుండు సామాన్లు కాల్చి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. జై అమరావతి నినాదాలు చేసి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బొడ్డు నరసింహ పాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిగా ఆమోదంతో రాష్ట్ర రాజధాని సమస్య పరిష్కారం అయిందన్నారు. కూటమి ప్రభుత్వ చొరవ తోనే అమరావతి రాష్ట్ర రాజధానిగా ఆమోదం పొందిందన్నారు. అమరావతి రాష్ట్ర రాజధానిగా అభివృద్ధి చెందితే రాష్ట్ర భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు.. ఈ కార్యక్రమం లో గోకిన జయ. పెమ్మి పద్మ. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు నిమ్మకాయల సుగుణ. టిడిపి వార్డ్ అధ్యక్షుడు రట్టి సంతోష్. టిడిపి నాయకుడు చౌడువాడ చిన్న,వార్డు తెలుగు యువత అధ్యక్షుడు కామేష్. వియ్యపు విశ్వేశ్వరరావు. కనకాల త్రినాథ్. ఈశ్వరరావు. తదితర కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధత తెలుగువారి ఆత్మగౌరవం





**కూర్మన్నపాలెం పెన్ పవర్, ఏప్రిల్ 04:** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు ఆమోదించిన సందర్భంగా గాజువాక 86వ వార్డు కూర్మన్నపాలెం ఎన్టీఆర్ విగ్రహం వద్ద వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా వార్డు మహిళలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, అనంతరం వార్డులో నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నా రాజధాని అమరావతి అనే నినాదాలతో బైక్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా వాటర్ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ అమరావతిని ఏకైక రాజధానిగా ఆమోదించడం చారిత్రాత్మక విజయం అని అన్నారు. ఎట్టకేలకు ఎన్నో అడ్డంకులు దాటుకొని న్యాయం గెలిచిందన్నారు. ఈ విజయం ఆంధ్ర రాష్ట్ర ఆత్మగౌరానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు .కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్ రావు , వార్డ్ సెక్రటరీ జగదీష్ , వార్డ్ ఉపాధ్యక్షులు కొర్లాన రమేష్ , వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ నాగార్జున వెంకటేష్ , గాజువాక తెలుగు యువత అధ్యక్షుడు గణపతి , వార్డ్ బిసి సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య , బీసీ సెల్ సెక్రెటరీ బొబ్బిలి శీను, బాలకృష్ణ,సింహాద్రి,నాయక్, బుజ్జమ్మ, రాధ, సత్య,తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానిగా చట్టబద్ధత పై సర్వత్రా హర్షం





**కూర్మన్నపాలెం పెన్ పవర్, ఏప్రిల్ 04:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 85వ వార్డు అగనంపూడి సెంటర్లో వార్డ్ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతిని చట్టబద్ధత చేసినందుకు నరేంద్ర మోడీ ,నారా చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ , శాసనసభ్యులు ,పార్లమెంటు సభ్యులకు, రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు,ధన్యవాదాలు తెలుపుతూ ఆనందంతో సంబరాలు చేసుకొని పటాసులు పేలిస్తూ ,స్వీట్లు పంచుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో గంతకోరు అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ, దొక్కా రమేష్, కోసూరి తాతారావు, విందుల రాజు,గుర్రం నూకరాజు, పాముల వసంత్, గజ్జల నూకరాజు, చందు రమేష్, మాడిశ వెంకట్రావు, అండిబోయిన మంగరాజు, గొల్లవిల్లి నూకరాజు, తలారి శ్రీనివాసరావు, కరణం సన్నీ,మాదాసు రామకృష్ణ,దుల్ల చెల్లారావు, కడవల రమణ,వడ్డాది శ్రీనివాసరావు, రవి, దానబాల అర్జున్, అమర పిన్ని త్రినాథ్, కొయ్య సింహాద్రి, ముచ్చు దయాకర్, పూడి సత్యారావు, పాలవలస ఈశ్వరరావు, తలారి శ్రీనివాసరావు, ఉరుకూటి రామనాయుడు, ఎలమంచిలి రమణ, ఏదూరి కుమార్ , ఛట్టి దేముడు, ఛట్టి అంజి, ప్రసాద్, పల్లా సతీష్, గంతకోరు సత్యవతి, శిరీష, హైమా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి శాశ్వత నిర్మూలన చేయడమే ఆపరేషన్ వజ్రపహార్ లక్ష్యం.

- సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాల స్వాధీనం.
- చింతపల్లి ఏఎస్పి నవజ్యోతి మిశ్రా.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4.** రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క గ్రామంలో ఆపరేషన్ వజ్రపహారుపై అవగాహన కల్పిస్తున్నట్లు చింతపల్లి అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నవజ్యోతి మిశ్రా తెలిపారు. శనివారం ఉదయం ఐదు గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ,చింతపల్లి సబ్ డివిజన్ అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధి కోటగున్నల గ్రామంలో ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని చింతపల్లి సీఐ ఎం. వినోద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ అనుమానిత వ్యక్తుల ఇళ్లలో నిషేధిత గంజాయి వంటి తనిఖీలు, అలాగే వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు ఉన్నాయా లేదా! వాహనాలు ఏమైనా దొంగిలించబడ్డవా అనే వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. గతంలో గంజాయి కేసుల్లో పట్టుబడ్డ వారితో అవగాహన కల్పిస్తూ వారి అనుభవాలను గ్రామస్తులకు వివరించడం జరిగిందన్నారు. అక్రమ గంజాయి వంటి కేసుల్లో చిక్కుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ప్రతి గ్రామంలో కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాహనాలకు సంబంధించి పత్రాలను చూపించి వాహనాలను యజమానులు తీసుకువెళ్లవచ్చునన్నారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించడం జరిగిందని, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే ఈ నెంబర్కు ఫోన్ చేసి నేరుగా చెప్పవచ్చును అన్నారు. తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంతరం యువతకు రెండు వాలీబాల్ సామాగ్రిని ఏ ఎస్ పి అందించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సీఐ ఎం. వినోద్ బాబు, అన్నవరం ఎస్సై రఘురామ్, పోలీసు సిబ్బంది, మరియు సీఆర్పీఎఫ్ సిబ్బంది సుమారు 40 మంది వరకు పాల్గొన్నారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ






**గాజువాక: పెన్ పవర్, ఏప్రిల్ 04:**జీవీఎంసీ పరిధి 65వ వార్డు భానోజీ తోట వాంబే కోలనీ గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో అంగరంగ వైభవంగా ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ సేవకులు ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథులకు మాట్లాడుతూ ప్రతి అధ్యాత్మిక శిక్షణా తరగతులు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలియజేశారు.ఈ వేసవి సెలవులలో 6సంవత్సరాలనుండి 18సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సనాతన ధర్మం పై అవగాహనా కలిపించాలానే లక్షంతో విష్ణుసహస్ర నామం, భగవతగీత, రామాయణం, పెద్దలు, గురువులపై భక్తి బావాలతో ఎలా మెలగాలి, మంత్ర ధ్యానం, విలువులతో కూడిన విద్య వంటి అంశాలపై ఏప్రిల్ 5 నుండి 45రోజులు పాటు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఈ తరగతులు ఉచితంగా అందించడమే కాకుండా పిల్లలకు రుచికరమైన అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పేరు. ముఖ్య అతిధులు మాట్లాడుతూఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం అన్నప్రసాద వితరణలో మేము కూడా పాల్గొనడం మా అదృష్టమని వెంకటేశ్వర స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో విజయ నాయక్, పెంటకోట రాజు , రుకుమంద్ర రావు,గొరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి, పప్పల ఆదిలక్ష్మి, పూడి శాంతి, కె.జానకి, జుత్తుల లక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై విమర్శలు గట్టిగా

**విశాఖలో వైసీపీ నిరసనలు, ప్రత్యేక పూజలు**



**విశాఖ, పెన్ పవర్, ఏప్రిల్ 04:**తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడును పదవి నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విశాఖలో ఆందోళన చేపట్టా రు. విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు సూచనల మేరకు 49వ వార్డు ఎన్జీవో స్ కాలనీలోని శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రార్థనలు చేస్తూ, వెంకటేశ్వర స్వామి పవిత్రత ను కాపాడాలంటే తక్షణమే బీఆర్ నాయుడును టీటీడీ చైర్మన్ పదవి నుండి తప్పించాలని నినా దాలు చేశారు.నాయకులు మాట్లాడుతూ, ఒక మహిళ బీఆర్ నాయుడు తనను మోసం చేశా దని, ఆయనకు ఎలాంటి పదవులు ఇవ్వవద్దని ముందుగానే ప్రభుత్వానికి లేఖ రాసినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఆ తరువాత బయటపడిన వీడియోలు, ఫోటోల నేపథ్యంలో కూడా ఆయనను పదవిలో కొనసాగించడం కో ట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తోం దని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, నియోజ కవర్గ పరిశీలకులు, వార్డు అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, బూత్ కన్వీన ర్లు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జై అమరావతి నినాదంతో మార్మోగిన పారిశ్రామిక ప్రాంతం





**గాజువాక : పెన్ పవర్, ఏప్రిల్ 04:** మహావిశాఖ నగరపాలక సంస్థ 66 వార్డులో ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ , ఆధ్వర్యంలో జై అమరావతి అనే నినాదంతో సుమారు 100 మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ కణితి రోడ్డు నుండి 60 ఫీట్ రోడ్ పాత గాజువాక పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రామ్ భాయ్ మాజీ 66 వార్డు అధ్యక్షుడు స్వర్ణపుడి సత్యనారాయణ, 66వ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జ్ మౌలాలి , యూనిట్ ఇన్చార్జి షేక్ ఇమామ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నెల్లి సాదు రావు, మిశ్రా రెడ్డి ,అన్వర్ జావేద్ ,నాగేశ్వరావు, నగేష్, వి మధు, పి. సత్తిబాబు ,ఈ .కామేష్ ,కే .త్రినాథ్, ఎస్ .దురేందర్, బి .నాగేశ్వరరావు, ఆన్సర్ వల్లి మోతి మున్వర్ షేక్ ఇమామ్ ,త్రినాథ్ ,యు ,తేజ, బి .కృష్ణ, ఏ .గోవిందులు, రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా ఉద్యోగిని వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఎట్రాసిటి కేసు నమోదు చెయ్యాలి**

**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 4:**అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలం దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గర్సింగి సచివాలయం లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త గుజేలి రాజ్యలక్ష్మిని అక్కడే పని చేస్తున్నా హెల్త్ సూపర్వైజర్ పుష్ప రాజు అనే ఉద్యోగి కులం పేరుతో దూషిస్తూ మానసికంగా, శారీరకంగా, వేధించడంతో తట్టుకోలేని రాజ్యలక్ష్మి నిన్న రాత్రి అందరు నిద్రపోయారని అనుకోని 10 గంటల సమయం లో ఆత్మహత్య ప్రయత్నం చేసింది. వెంటనే గ్రహించిన ఆమె భర్త మరియు కుటుంబం సభ్యులు హుటాహుటిన ఆమెను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది.

విషయం తెలుసుకున్న యూనియన్ నాయకులు కూడా రాధాకృష్ణ, లింగేరి సుందర్ రావు, శెట్టి నాగరాజు ఆమెను పరమార్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె తన గోడును సంఘాల వారితో చెప్పుకుంటూ

నేను పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న పుష్పరాజు అనే వ్యక్తి నన్ను వేధింపులకు గురిచేస్తున్నాడని, అసభ్యకరంగా మాట్లాడటం, అసభ్యకరంగా ప్రవర్తించడం బూతు మాటలు ఆడడం, గట్టిగా మాట్లాడితే కొండ దానివి నీకెందుకు ఇక్కడ ఉద్యోగం మీ ఇంటిలో వెళ్లి నువ్వు పని చేసుకుని బ్రతుకు మీ ఎస్టీ కొండ వాళ్లకు ఉద్యోగాలు అవసరం లేదు, మీరు ఉద్యోగాలు చేయలేరు అంటూ తీవ్రమైన పదజాలంతో తోటి ఉద్యోగుల ఎదుట పలుమార్లు అవమానించడం జరిగిందని ఆమె చెప్పింది. ఈ విషయం వైధ్యాధికారులకు తెలియజేసిన అతని యొక్క ప్రవర్తనతో భయపడి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, నేను లోకల్ నాకు ఎవరు ఏం చేయలేరు అని అందర్నీ భయపెడుతుంటాడని, అందుకే నాకు అతనివలన హాని ఉందనే భయం, న్యాయం జరగదనే అభిప్రాయనికి వచ్చింది ఆత్మ హత్యకు నాకు నేనుగానే చేసుకున్నానని, బ్రతకాలనీ నాకు లేదని ఆమె నాయకుల ఎదుట బోరున విలపించింది. నాకు న్యాయం జరిగేలాగా, అతనిపై కఠిన చర్యలు తీసుకునే లాగా సహాయం చేయాలని ఆమె నాయకులను విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ న్యాయం జరిగేలాగా కృషి చేస్తామని ఎస్టీ గిరిజన మహిళా ఉద్యోగిపై అసభ్యకరమైన పదజాలంతో కులం పేరుతో శారీరకంగా మానసికంగా వేధింపులు గురిచేసిన పుష్పరాజును అరెస్టు చేసి ఉద్యోగం నుండి తొలగించే వరకు ఊరుకునేది లేదని ధైర్యంగా ఉండాలని ఆమెకు భరోసా ఇవ్వడం జరిగింది..

గిరిజన మహిళా ఉద్యోగిపై కులం పేరుతో దూషిస్తూ అసభ్యకరంగా మాట్లాడిన పుష్ప రాజు పై గా ఎట్రాసిటి కేసు నమోదు చెయ్యాలని, ఉద్యోగం నుండి తొలగించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల , గిరిజన సంఘాలతో ఉద్యమం చేపడతామని వారు పత్రికా ముఖంగా తెలియ జేశారు.

కార్యక్రమం లో శెట్టి నాగరాజు, కూడా రాధాకృష్ణ, లింగేరి సుందర్ రావు,-ూ×ూఖీ క్రిష్ణ నాయకులు పాల్గొన్నారు.

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజధాని పండుగ.

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం .విజయ భారతి.**



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4.** ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని పార్లమెంట్ చట్టం ద్వారా గుర్తించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల సమక్షంలో అమరావతి పండుగను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శాశ్వత రాజధానిగా అమరావతి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉద్యోగ కల్పన ఎక్కువ మందికి రావాలని ప్రపంచ రాజధానులతో పోటీపడి అభివృద్ధి చెందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజనుల గొప్ప నాయకుడు కిడారి ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం

**రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని కిడారి ఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కీ.శే. కిడారి సర్వేశ్వరరావు గారి 54వ జయంతి సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గారు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కీ.శే. కిడారి సర్వేశ్వరరావు గారు గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. గిరిజనుల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి అభ్యున్నతికి కట్టుబడి పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఉంటూనే ప్రాణాలు కోల్పోయిన ఆయన త్యాగం చిరస్మరణీయమని అన్నారు.

కిడారి సర్వేశ్వరరావు గారి ఆశయ సాధన కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదని, కానీ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయడం ద్వారా నిజమైన నివాళి అర్పించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అడికటియ తిరుపతిరావు, మాజీ అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,, వెంకటరావు, సూరిబాబు, టీడీపీ యువ నాయకులు త్రినాధ్ మహేష్, మహేశ్వరి ద్రౌపతి, రమేష్ రామలింగం, అప్పలనాయుడు, మురళి తదితరులు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## గెస్ట్ లెక్చరర్స్ కి వేసవిలో వేధింపులు.



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఏప్రిల్ 04**: ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ అండ్ గెస్ట్ లెక్చరర్స్ కి మండుటెండ వేసవిలో అడ్మిషన్ల కోసం ఫీల్డ్ వర్క్ చేయమనడం ఎంతవరకు సమంజసమని ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మధరావు ప్రశ్నించారు. ఈ మేరకు శ్రీకాకుళం నుండి అయినా ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం జూనియర్ కాలేజీలు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మాత్రమే పనిచేయాలి. కానీ కమీషనర్ ఆదేశాలను తుంగలో తొక్కి మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కూడా అదనంగా పనిచేయుచుకుంటున్నారని వాపోయారు. ప్రశ్నిస్తే మేము చెప్పినట్లు చేయాల్సిందేనని, లేదంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపల్స్ బెదిరిస్తున్నారని వాపోయారు. తమలాగే అదే కాలేజీలో పనిచేస్తున్న ప్రభుత్వ లెక్చరర్స్ కు మాత్రమే ఈ నిబంధనలు వర్తించవా.. వాళ్లు ఒక పూటే పని చేసి వెళ్ళిపోతున్నారు కదా అని ప్రశ్నిస్తే ప్రిన్సిపల్స్ తమకు టార్గెట్ చేసి వేధిస్తున్నారని తెలిపారు. మండుటెండ వేసవిలో అడ్మిషన్ల కోసం తిరగడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నామని ఈ విషయంపై ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా, రాష్ట్ర అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుచున్నారు.

## నాతవరంలో వసతి గృహాలు పాఠశాలలపై ప్రత్యేకాధికారి తనిఖీ....



**నాతవరం,పెన్ పవర్ (ఏప్రిల్ 04):** మండలం లో గల ఎస్సీ, బిసి వసతి గృహాలు,పాఠశాలలను మండల ప్రత్యేకాధికారి జీ. మంగవేణి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎంఎస్. శ్రీనివాస్, ఎంఈఓ కే. వరహాలబాబు కూడా ఆమెతో కలిసి పాల్గొన్నారు.అధికారులు వసతి గృహాల ఆవరణలు,తాగునీటి సౌకర్యాలు,పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.వసతి గృహాలు మరియు పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడండి..



- బిఆర్ నాయుడును చైర్మన్ పదవి నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసిన పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు
- మత్స్యరాస విశ్వేశ్వర రాజు
- మరియు నాయకులు.

**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 4:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు తిరుమల పవిత్రతను కాపాడే దిశగా టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుని. వెంటనే చైర్మన్ పదవి నుండి తొలగించాలని. ఈరోజు పాడేరు నియోజకవర్గం కేంద్రంలో పాడేరు శాసన సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి గాజువాక నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు మరియు వైయస్సార్సీపి నాయకులతో కలిసి పాడేరులో వెలసిన ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పాడేరు శ్రీ.శ్రీ.శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మీడియా సమావేశంలో శాసన సభ్యులు అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లాంటి పవిత్రమైన క్షేత్రం పాలక మండలి చైర్మన్ గా ఉండి పరాయి మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన బిఆర్ నాయుడుని చైర్మన్ పదవి నుండి తొలగించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటపెట్టుకుని కాపాడుకోవడం సిగ్గు చేటని అన్నారు

వెంకటేశ్వర స్వామి వారి భక్తులు మరియు దేశ ప్రజలందరూ కొన్ని లక్షలాది మంది బిఆర్ నాయుడు మీద ఎన్ని విమర్శలు చేసినా, ఆరోపణలు చేస్తున్న కళింకితుడైన బిఆర్ నాయుడును చంద్రబాబు వెనకేసుకురావడం అత్యంత దారుణం.

మహిళల జోలికొస్తే అదే చివరిరోజు అంటు ప్రగల్భాలు పలికే చంద్రబాబు బిఆర్ నాయుడు వేరే మహిళతో తప్పుగా బిహేవ్ చేస్తూ దొరికిన వీడియోలు కనబడలేదా అంటూ మొండి పడ్డారు

నిన్న కూడా పవిత్రమైన ఒంటిమెట్టు శ్రీ కోదండరామాలయంలో రాములవారి కళ్యాణంలో నిస్సిగ్గుగా బిఆర్ నాయుడును చంద్రబాబు నాయుడు వెనకేసుకుని తిరిగారు

అపవిత్రం చేసిన బిఆర్ నాయుడుని తక్షణమే చైర్మన్ పదవి నుండి తొలగించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జి మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు నుర్మని మత్యకొండం నాయుడు,వైస్ ఎంపీపీలు కుంతురు కనకాలమ్మ, కుడుముల సత్యనారాయణ, మాజీ ఇావీజ చైర్మన్ లకే రామసత్యవతి, జి మాడుగుల మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగరాజు, మరియు వివిధ పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల సేవలు మరువలేనివి.

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీ సేవలు చాలా అవసరం.
- పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నందుకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినా.
- శాసన సభ్యులు వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు
- మత్స్యరాస. విశ్వేశ్వర రాజు .




**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 4:**రాజ్యాంగబద్ధమైన ప్రజలుచేతా ఎన్నుకోబడి ఐదేళ్ల పాటు గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు చేసిన సేవలు ఎనలేనివని పాడేరు ఎమ్మెల్యే వైయస్సార్సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. పాడేరు నియోజకవర్గం లోని పాడేరు, జి.మడుగుల మండలాలు చెందిన సర్పంచులను ఈరోజు తన క్యాంపు కార్యాలయంలో ఆహ్వానించి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

శాసన సభ్యులు మాట్లాడుతూ ఐదేళ్లపాటు పంచాయితీ సర్పంచులు గా విశేష సేవలందించి. కరోనా కష్టకాలంలో కూడా సర్పంచులు చేసినా సేవలు మరువలేమని అన్నారు. గ్రామ స్థాయిలో వైఎస్ఆర్సీపీ బలోపేతానికి సర్పంచులు ఎంతగానో కృషి చేశారన్నారు. మీ సేవలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో భవిష్యత్ లో కూడా మంచి మేలు జరుగుతుందని అన్నారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిపిన అందరు కట్టుబడి ఉండి పార్టీ అభ్యర్థుల విజయానికి పని చేయాలని సూచించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించారని స్పష్టం చేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితుల్లో ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన వైఎస్ఆర్సిపి అభ్యర్థులు గెలవటం ఖాయమని చెప్పారు.


ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు గాజువాక నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు ,జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జి మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు నుర్మని మత్యకొండం నాయుడు,వైస్ ఎంపీపీలు కుంతురు కనకాలమ్మ, కుడుముల సత్యనారాయణ, మాజీ ఇావీజ చైర్మన్ లకే రామసత్యవతి, జి మాడుగుల మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగరాజు, మరియు వివిధ పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 7న మండల సర్వసభ్య సమావేశం



**గూడెం కొత్తవీధి పెన్ పవర్,ఏప్రిల్ 4:**మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీ మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షత వహించనున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రమణబాబు మాట్లాడుతూ, సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, అధికార ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.అలాగే ఇటీవల పదవీకాలం ముగిసిన సర్పంచులకు సత్కార సభను నిర్వహించడంతో పాటు, నూతనంగా నియమితులైన పంచాయతీ ప్రత్యేక అధికారుల పరిచయ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు అధికారులు తెలిపారు.

## చింతపల్లి పంచాయితీ మాజీ సర్పంచ్ పుష్పలత దంపతులకు ఘన సన్మానం.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4.**అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ దురియా పుష్పలత, హేమంత్ కుమార్ లకు మాజీ ఏఎంసీ చైర్పర్సన్ మరియు మెడికల్ బోర్డు మెంబర్ జల్లి హలియా రాణి, గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ శనివారం దుస్సాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల సుదీర్ఘ పాలనలో ఎక్కడ ఎటువంటి చెడ్డ పేరు లేకుండా పాలన కొనసాగించారన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో తమదైన ముద్ర వేసి ప్రత్యేకతను చాటి చెప్పారన్నారు. పంచాయతీ పరిధిలో రోడ్లు, మంచినీటి సరఫరా, కమ్యూనిటీ భవనం ఏర్పాటు, పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యతనిస్తూ పంచాయతీ ప్రజల మన్ననలను చూరగొన్నారన్నారు. పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించిన దంపతులకు సన్మానం చేయడం గొప్ప భాగ్యంగా భావిస్తున్నామన్నారు. సన్మాన గ్రహీతలు మాజీ సర్పంచ్ పుష్పలత దంపతులు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో తమకు అవకాశం ప్రజలు కల్పిస్తే పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకు వెళ్తామని, ప్రజలకు సేవ చేసే భాగ్యం తో తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, కొయ్యూరు మాజీ మండల అధ్యక్షులు జల్లి బాబులు, షేక్ రెహ్మాన్ (బుజ్జి), పడాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఉరుములు మెరుపులతో భారీ వాన.

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4.** చింతపల్లిలో ఉరుములు మెరుపులతో శనివారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం సుమారు మూడు గంటల ప్రాంతం నుండి 5 గంటల వరకు ఏకధాటిగా రెండు గంటలు భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులకు తోడు గాలి ఎక్కువగా వీ యడంతో మామిడి, జీడి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పూత, పిందే రాలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మన్యంలోనూ భానుడి ప్రతాపం పెరిగి అత్యధిక ఉష్ణోగ్రతలు మొదవుతున్న నేపథ్యంలో శనివారం కురిసిన వర్షానికి , వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ప్రజలు ఆహ్లాదపడ్డారు.

# టీటీడీ చైర్మన్ తొలగించాలి మాజీ డిప్యూటీ సీఎం పి రాజన్న దొర

**సాలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ ఛి. ఆర్. నాయుడును తొలగించాలని మాజీ డిప్యూటీ సీఎం పి రాజన్న దొర. తెలిపారు. శనివారం ఉదయం శ్రీనివాస్ నగర్ కాలనీ వెంకటరమణ మూర్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ హిందువులు మనోభావాలు దెబ్బతిన్న విధముగా పత్రికల్లో మీడియాలో ప్రెస్మీట్లో చెప్తున్నారు అని అన్నారు. సనాతన ధర్మం. శాశ్వతమని అన్నారు. భక్తులు భక్త తుకారాం, రాందాస్ అన్నమయ్య, భక్తులు హిందూ మతం పై ప్రచారం చేస్తున్నారని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భక్తులు మనోభావాలు దెబ్బతీరాదని అన్నారు. కలియుగ దైవము అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు ఏడుకొండల వెంకట రమణ అని అన్నారు. తెలుగుదేశం నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలిపిరి సంఘటనలో ప్రమాదంలో కలియుగ దైవము ఏడుకొండల వెంకటరమణ కాపాడాడని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి స్పందించి వెంటనే టిటిడి చైర్మన్ తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు దండి శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి. పాచిపెంట ఎంపీపీ బి. ప్రమీల సాలూరు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సువ్వాడ భరత్ శ్రీనివాసరావు పాచిపెంట సాలూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



## వైసీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన వైసిపి మండల అధ్యక్షుడు గిరిప్రసాద్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 4:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జీకే వీధి మండల కేంద్రంలో పంచాయితీ పార్టీ అధ్యక్షులు కొర్ర నూకరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. గూడెం కొత్తవీధి మండలంలోని 16 పంచాయితీలలో అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలు గెలిపించి పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కు, అలాగే పాడేరు ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు కు బహుమతిగా ఇవ్వాలని అన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని, పార్టీ అభివృద్ధికి పనిచేసే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. పార్టీకి చెందిన ఎవరికైనా ఇబ్బందులు వచ్చినప్పుడు వెంటనే స్పందించి సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, యూత్ అధ్యక్షులు కొర్ర బాబి, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కొర్ర జాషువా, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కొర్ర రాంబాబు, మాజీ సూపర్ సర్పంచ్ కొర్ర కృపా తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీగా కార్యకర్తలు హాజరయ్యారు.

# విద్యుత్ ఘాతానికి బాలుడు మృతి



**సాలూరు పెన్ పవర్ ఏప్రిల్4:** సాలూరు మండలం మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కొర్ర. దిలీప్ 14 సంవత్సరాలు. విద్యుత్ ఘాతానికి బలై శనివారం ఉదయం మృతి చెందాడు. పోలీసులు అందించిన సమాచారం దిలీపు కరాచవలస పంచాయతీ కె కరకవలస గ్రామము నుండి రోజు మామిడిపల్లి ఉన్నత పాఠశాలకు వెళుతుంటారని. శనివారం ఉదయం విరామ సమయములో పరహరి గోడ బయట అరటి తోటకు బహార్ భూమి కోసం వెళ్లారు పక్కనే విద్యుత్ వైర్ తలకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడకు అక్కడే మృతి చెందారు. పాఠశాల సిబ్బంది బాలుడు మృతదేహాన్ని సాలూరు ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి శవ పంచనామ జరిపించి తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అయ్యప్ప సాలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు సాలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారా.

# కోటియా. గ్రామాల్లో పర్యటించిన ప్రత్యేక అధికారి ఎంపీడీవో పార్వతియు



**సాలూరు ఎం పవర్ ఏప్రిల్ 4:** సాలూరు మండలం కోటియా. పరిధిలో ఉన్న గంజాయి భద్ర గ్రామంలో ఫ్రైడే డ్రై డే, కార్యక్రమము శుక్రవారం నిర్వహించాలి. గుడ్ ఫ్రైడే సెలవు దినము కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారము శనివారం ఉదయం సాలూరు మండలం గంజాయి భద్ర పంచాయతీలో మండల ప్రత్యేక అధికారి రమణమూర్తి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించామని ఎంపీడీవో, జి. పార్వతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ గిరిజన గ్రామాలు గంజాయి భద్ర కోటియా ఎగురు శంబి, దిగువ శంబి ధూళి భద్ర, గ్రామాల్లో గిరిజనులు స్థితిగతులు తెలుసుకోవడానికి ఫ్రైడే డ్రై డే. కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచే పరిసర ప్రాంతాలు శుభ్రముగా ఉంచుకోవాలని కాలువలు శుభ్రం చేసుకోవాలని కాలువల్లో వ్యర్థ పదార్థాలు వేయరాదని గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించి చైతన్యవంతులు అవ్వాలని అన్నారు. ప్రత్యేక అధికారి రమణమూర్తి మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఆరు నెలల నుండి మలేరియా జ్వరాలు తగ్గుముఖము పెట్టాయని అన్నారు. గిరిజనులు నిరక్షరాస్యత కారణంగా ఒరిస్సా పిహెచ్సి కు వైద్య సేవలకు వెళుతున్నారని అన్నారు. సాలూరు పట్టణంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభించారని గిరిజనులు సాలూరు ఏరియా ఆసుపత్రులు వైద్య సేవలు వినియోగించుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అన్ని వ్యాధులకు వైద్యం చేస్తారని అన్నారు. 26 మంది నైపుణ్యము గల డాక్టర్లు ఉన్నారని అన్నారు. గిరిజనులు ప్రసూతి సమయంలో సాలూరు ఏరియా ఆసుపత్రిలో చేరాలని అన్నారు. వైద్య సేవలు గిరిజనులు వినియోగించుకోవాలని ప్రత్యేక అధికారి తెలిపారు.

## సచివాలయాల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఏప్రిల్ 04:** ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా అందాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. శనివారం పాతపట్నం పర్యటనలో భాగంగా ఆయన పాతపట్నం సచివాలయం-1ను ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయంలోకి ప్రవేశించిన వెంటనే సిబ్బంది హాజరు పట్టీని స్వాధీనం చేసుకున్న కలెక్టర్, ఉద్యోగుల హాజరును స్వయంగా పరిశీలించారు. కొందరు సిబ్బంది ఫీల్డ్ డ్యూటీలో ఉన్నట్లు తెలుసుకున్న ఆయన, వారి కదలికలను ధ్రువీకరించేందుకు మూమెంట్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం సచివాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ వినూత్నంగా స్పందించారు. ఇటీవల పి జి ఆర్ ఎస్ ద్వారా పరిష్కరించబడిన రెండు దరఖాస్తులను యాదృచ్ఛికంగా ఎంచుకుని, నేరుగా ఆ దరఖాస్తుదారులకు ఫోన్ చేశారు. వారికి అందిన సేవల నాణ్యత, సిబ్బంది స్పందనపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు తమ సమస్యలు సకాలంలో పరిష్కారమయ్యాయని, సచివాలయ సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలపడంతో కలెక్టర్ సిబ్బందిని అభినందించారు.

సచివాలయం పనితీరుపై సానుకూలత వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రజల సమస్యల పట్ల ఇదే విధమైన అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రతి దరఖాస్తును బాధ్యతగా స్వీకరించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో ఘన వీడ్కోలు కార్యక్రమం





- అదనపు ఎస్పీ ఎం. దేవ ప్రసాద్‌కు సత్కారం
- అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసలు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో అదనపు ఎస్పీగా విశిష్ట సేవలు అందించిన ఎం.దేవ ప్రసాద్ కి శనివారం ఘన వీడ్కోలు పలికారు. ఇటీవల ఎస్పీ హోదాకు పదోన్నతి పొంది సీఐడీకి బదిలీ అయిన ఆయనను జిల్లా పోలీసు యంత్రాంగం ఆత్మీయంగా సన్మానించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, దేవ ప్రసాద్ 37 ఏళ్ల సుదీర్ఘ సేవలో సంపాదించిన అనుభవంతో జిల్లా పోలీసు శాఖకు వెన్నెముకలా నిలిచారని కొనియాడారు. వయసుతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆయన తపన యువ అధికారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ముఖ్యంగా ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తులో ఆయన చూపిన నైపుణ్యం, ఆధునిక సాంకేతికత వినియోగంలో చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రశాంతంగా వ్యవహరిస్తూ సమయోచిత నిర్ణయాలు తీసుకోవడంలో దేవ ప్రసాద్ నైపుణ్యం జిల్లా పోలీసు శాఖకు ఎంతో మేలు చేసిందని ఎస్పీ పేర్కొన్నారు.

ముఖ్యంగా వీఐపీ పర్యటనల సమయంలో భద్రతా ఏర్పాట్లలో ఆయన అమలు చేసిన వ్యూహాలు ఆదర్శప్రాయమని అన్నారు. అనంతరం దేవ ప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో పనిచేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఎస్ఐ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించిన ప్రతి అధికారికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఎస్పీ తుహిన్ సిన్హా నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, డీఎస్పీలు ఇ. శ్రీనివాసులు, బి. మోహనరావు, పి. శ్రీనివాసరావు, ఏవో సి.హెచ్. తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి తదితరులు, జిల్లా సీఐలు, ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా దేవ ప్రసాద్ కి జ్ఞాపిక అందజేసి, వారి భావిజీవితం సుఖసంతోషాలతో నిండాలని అధికారులు ఆకాంక్షించారు.

# గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగల సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం






**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండుగల సందర్భంగా విశాఖపట్నంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. ఐజిఎం పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నగరంలోని ఎన్ఏడి జంక్షన్‌లో ఉన్న సెయింట్ థామస్ చర్చ్ నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర గోపాలపట్నం బంక్ జంక్షన్ వరకు కొనసాగింది. మార్గమంతా ప్రార్థనలు, కీర్తనలు, ఆధ్యాత్మిక సందేశాలతో నిండిపోయింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల వారు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, యేసుక్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాశీలత మరియు శాంతి మార్గం ప్రతి మనిషి జీవితంలో ఆచరణీయమని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించుకోవడానికి ఈ పండుగలు మంచి అవకాశమని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐజిఎం ప్రతినిధులు, పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, వివిధ సంఘాలకు చెందిన విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మొత్తం మీద "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం ఆధ్యాత్మికతను, ఐక్యతను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది.

# వెంకటాపురంలో యువజన సంఘం భవనానికి శంకుస్థాపన

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** స్థానిక విశాఖ పశ్చిమ, వెంకటాపురంలో శ్రీ వేమన రెడ్డి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న కొత్త భవనానికి ఈరోజు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ గణబాబు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. సంఘం అభివృద్ధికి భవనం కీలకం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ యువజన సంఘాలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సంఘం కోసం స్వంత భవనం నిర్మించుకోవడం అభినందనీయమని, ఇది భవిష్యత్తులో వివిధ సేవా కార్యక్రమాలకు కేంద్రంగా మారుతుందని అన్నారు. స్థానిక నాయకుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు, సంఘం అధ్యక్షులు కంపర ఆనంద్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే ఇతర నాయకులు, రెడ్డి కుల కమిటీ సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సేవా కార్యక్రమాలకు వేదికగా మారనున్న భవనం. నిర్మించబడుతున్న ఈ భవనం ద్వారా యువజన సేవా కార్యక్రమాలు, సామాజిక సేవలు, సమావేశాలు నిర్వహించడానికి సౌకర్యం కలుగుతుందని సంఘం ప్రతినిధులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు

- ఆరోగ్యకరమైన బిడ్డల కోసం కులాకార్ బియ్యం పంపిణీ
- ఆకట్టుకున్న చేతివృత్తులు, వెదురు ఇల్లు
- ప్లాస్టిక్, ఫ్లెక్సీలు లేకుండా శబల భోజనాలు

**విశాఖ ఏప్రిల్ 04(పెన్ పవర్)** శబల భోజనాల పండుగ లో బాగంగా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం కోసం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయరాం నేతృత్వంలో నిర్వహించారు. శనివారం ఉదయం సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ లో నేతృత్వంలో నాల్గవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. దేశంలో ఆరోగ్యకరమైన బిడ్డల కోసం గర్భవతులకు కులాకార్ బియ్యం పంపిణీ చేశారు. అలాగే ఇక్కడ నిర్వహించిన చేతివృత్తులు, వెదురు ఇల్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్లాస్టిక్, ఫ్లెక్సీలు లేకుండా శబల భోజనాల పండుగ నిర్వహించడం విశేషం.



మట్టి కుండలతో మంచి నీరు అందుబాటులో ఉంచారు. ప్రధానంగా ధనియాలు, సోంపు, జిలకర్ర, లవంగాలు, జాజీ కాయ, యాలకులు, దాల్చినిచక్క, పచ్చ కర్పూరం, వట్టి వేరు , నిమ్మకాయల రసం కలిపిన నీరు అందుబాటులో ఉంచారు. గోవర్ధన గిరి మహేష్ తీసుకు వచ్చిన దేశీయ ఆవులు చూడడానికి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అలాగే విత్తనాలు, ప్రకృతి ఆధారంగా పండించిన పంటలు అమ్మడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నయన, విఎంఆర్డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, ఎసిపి మణికంఠ, ఎసిబి డిఎస్పీ హర్షిత, జిల్లా పర్యాటక శాఖ అధికారి మాధవి, జి విఎంసి సిఎం ఒ నరేష్ కుమార్, ప్రకృతి వైనం ప్రసాద్, విశ్వమానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాసరావు, సర్వాయి సంస్థ శైలేంద్ర, ఎయు అల్యూమిని అసోసియేషన్ ప్రతినిధి



వఫీురా, పంచగవ్య రామకృష్ణ , విద్యా వేత్త ఇంద్రాణి, యోగా గురువు ఆర్ ఎం వి సత్యనారాయణ, సంకల్ప కళా గ్రామం జమీలియా తదితరులు పాల్గొని మాట్లాడారు.

ప్రకృతి రైతు పిఎల్ ఎన్ రాజు, ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగోమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మాణ్య వర్మ, కోకో అండ్ కేన్ రాజశేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం,

# సర్పంచ్ రమణమ్మ ఘన సన్మానం.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4.** గడచిన ఐదేళ్లపాటు పంచాయతీ సర్పంచ్ గా సుపరిపాలన అందించిన కిటుముల సర్పంచ్ గెమ్మెల రమణమ్మ ను ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు వనము పద్మ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, ఆ పంచాయతీలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, కూటమి నాయకులు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు పద్మ మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా గడచిన ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో పంచాయతీలోని గ్రామాల అభివృద్ధి కోసం, పంచాయతీలోని ప్రజల సంక్షేమం కోసం సర్పంచ్ గెమ్మెల రమణమ్మ చేసిన కృషి అభినందనీయం అన్నారు. ప్రతి గ్రామానికి సిమెంటు రహదారులు, త్రాగునీటి సమస్య పరిష్కారానికి అధిక నిధులు కేటాయించడమే గాక, ప్రతి పనిలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా ఆమె తీసుకున్న నిర్ణయాలు పంచాయతీ అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయన్నారు. అదే క్రమంలో వైకాపా నాయకుడు, ట్రైకార్ మాజీ డైరెక్టర్ సుర్ల లోవరాజు మాట్లాడుతూ మహిళ అయినప్పటికీ మారుమూల గ్రామాలలోనూ సమస్యల పరిష్కారానికి వ్యక్తిగతంగా వెళ్లి సమస్యలు పరిష్కరించిన సర్పంచ్ రమణమ్మ అన్నారు. గడచిన ఐదేళ్లలో పంచాయతీలోని అన్ని గ్రామాల అభివృద్ధిలోనూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలోనూ ఆమె చూపిన చొరవ అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు వనము పోతురాజు, వార్డు సభ్యుడు రాధాకృష్ణ, సుందర్, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు సన్యాసిరావు, పంచాయతీ కార్యదర్శి జగదీష్, యువజన విభాగం అధ్యక్షుడు పండు, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో పంచాయతీలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## పులిగుమ్మిలో శ్రీ రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కిమిడి రామ్ మాలిక్ నాయుడు గారు...

**చీపురుపల్లి నియోజకవర్గం పెన్ పవర్ ఏప్రిల్ 04.**
మెరకముడిదాం మండలం, పులిగుమ్మి గ్రామంలో నిర్వహించిన శ్రీ రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత శ్రీ కిమిడి రామ్ మాలిక్ నాయుడు గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరాముని ఆశీస్సులు అందుకున్నారు. గ్రామ ప్రజలతో కలిసి కార్యక్రమంలో భాగస్వామ్యమై, భక్తిశ్రద్ధలతో జరిగిన ప్రతిష్ట వేడుకలను అభినందించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రజల ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు.
అనంతరం గ్రామ పెద్దలు, భక్తులు ఘన స్వాగతం పలికి, తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంపుమానుపాకలు గ్రామంలో ఎంపీటీసీ పసుపులేటి నాగమణి పర్యటన

సమస్యలపై దృష్టి



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఏప్రిల్ 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం కంపుమానుపాకలు గ్రామంలో జీకే వీధి ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి సీసీ రోడ్లు, శుద్ధమైన తాగునీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తులు ఆమెకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎంపీటీసీ మాట్లాడుతూ, పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి సూచనల మేరకు గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు.గ్రామంలో ఉన్న సమస్యలను పార్టీ ఇన్‌చార్జ్‌తో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. గ్రామాభివృద్ధికి తగిన చర్యలు తీసుకునే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు.

## చింతపల్లి ఆసుపత్రిలో ఎక్స్‌రే యంత్రం మొరాయింపు.. రోగులకు తీవ్ర ఇబ్బందులు



**స్టాఫ్ రిపోర్టర్ చింతపల్లి/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఏప్రిల్ 4:** పాడేరు జిల్లా ఆసుపత్రి తర్వాత అత్యధికంగా రోగులకు వైద్య సేవలు అందిస్తున్న చింతపల్లి సామాజిక ఆసుపత్రిలో ఎక్స్‌రే యంత్రం పనిచేయకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జీకేవీధి, చింతపల్లి, కొయ్యూరు, జీ.మాడుగుల మండలాల పరిధిలోని వందలాది గ్రామాలకు ఈ ఆసుపత్రి ప్రధాన ఆరోగ్య కేంద్రంగా ఉంది. గిరిజన ప్రాంతాలకు కీలకమైన ఈ ఆసుపత్రిలో ఎక్స్‌రే యంత్రం గత వారం నుంచి మరమ్మతులకు గురైందని భారతీయ హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ అశోక్ తెలిపారు.ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, ఎముకలకు సంబంధించిన వ్యాధులతో వచ్చే రోగులకు ఎక్స్‌రే సేవలు అత్యంత అవసరం. అయితే యంత్రం పనిచేయకపోవడంతో సేవలు నిలిచిపోయాయి. ముఖ్యంగా శనివారం పెద్ద సంఖ్యలో ఎక్స్‌రే కోసం వచ్చిన రోగులు ఇబ్బందులు పడ్డారని ఆయన పేర్కొన్నారు.ఎక్స్‌రే అవసరమైన రోగులను నర్సీపట్నం ఆసుపత్రికి పంపిస్తున్నారని తెలిపారు. దీనిపై వైద్యాధికారులను ప్రశ్నించగా, యంత్రం దెబ్బతిన్న వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు వారు చెప్పినట్లు వివరించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎక్స్‌రే యంత్రాన్ని త్వరగా మరమ్మతు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## హెల్మెట్ ధారణతో ప్రాణాపాయం నుండి రక్షణ పొందండి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఏప్రిల్ 04:** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ పట్ల నాలుగు రోడ్ల కూడలి వద్ద అవగాహన కార్యక్రమం పార్వతీపురం పోలీసులు చేపట్టారు. ద్విచక్ర వాహనాలపై సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, ప్రతి సంవత్సరం చాలా మంది వాహనదారులు రహదారి ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వలన రహదారి ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాల పాలై, ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వాహనాలు నడిపినపుడు ప్రతీ వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరిస్తే, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ చిన్న గాయాలతో ప్రాణాలను రక్షించుకొనే పరిస్థితులు ఉంటాయన్నారు. హెల్మెట్ ధరించుట వలన కలిగే లబ్ధిని వాహనదారులకు వివరించి ద్విచక్ర వాహనంపై బయటకు వస్తే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యం కారణంగా వారి కుటుంబాలు వీధిన పడకూడదన్నారు. మత్తుపదర్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అదేవిధంగా వాహనం నడిపే వారే కాకుండా వెనుకన కూర్చునే వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. అతివేగం ప్రమాదకరమని, వేగంకన్నా సురక్షిత ప్రయాణం ముఖ్యమని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, ప్రమాదాల నివారణలో పోలీసుశాఖకు సహకరించాల్సిందిగా ప్రజలను కోరారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వ్యక్తులపై ఎం.వి.నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు..
ఈ అవగాహన కార్యక్రమంలో సిఐతో పాటు పట్టణ ఎస్సై ప్రయోగ మూర్తి, ట్రాఫిక్ ఎస్సై పాపారావు మరియు ట్రాఫిక్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

## గంజాయి రహిత సమసమాజ స్థాపన లక్ష్యమే ఆపరేషన్ వజ్రపహార్ .

### సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాల స్వాధీనం.

### చింతపల్లి ఏఎస్పి నవజ్యోతి మిశ్రా.

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4.** రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క గ్రామంలో ఆపరేషన్ వజ్రపహారుపై అవగాహన కల్పిస్తున్నట్లు చింతపల్లి అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నవజ్యోతి మిశ్రా తెలిపారు. శనివారం ఉదయం ఐదు గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ,చింతపల్లి సబ్ డివిజన్ అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధి కోటగున్నల గ్రామంలో ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని చింతపల్లి సీఐ ఎం. వినోద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ అనుమానిత వ్యక్తుల ఇళ్లలో నిషేధిత గంజాయి వంటి తనిఖీలు, అలాగే వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు ఉన్నాయా లేదా! వాహనాలు ఏమైనా దొంగిలించబడ్డవా అనే వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. గతంలో గంజాయి కేసుల్లో పట్టుబడ్డ వారితో అవగాహన కల్పిస్తూ వారి అనుభవాలను గ్రామస్తులకు వివరించడం జరిగిందన్నారు. అక్రమ గంజాయి వంటి కేసుల్లో చిక్కుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ప్రతి గ్రామంలో కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాహనాలకు



సంబంధించి పత్రాలను చూపించి వాహనాలను యజమానులు తీసుకువెళ్లవచ్చునన్నారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించడం జరిగిందని, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే ఈ నెంబర్కు ఫోన్ చేసి నేరుగా చెప్పవచ్చును అన్నారు. తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంతరం యువతకు రెండు వాలీబాల్ సామాగ్రిని ఏ ఎస్ పి అందించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సీఐ ఎం. వినోద్ బాబు, అన్నవరం ఎస్సై సాయిరాం, పోలీసు సిబ్బంది, మరియు సీఆర్పీఎఫ్ సిబ్బంది సుమారు 40 మంది వరకు పాల్గొన్నారు.

## నక్కాఅప్పలరాజు వ్యాపారంగంలో మరిన్ని విజయాలు సాధించాలి.



ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్ ఏప్రియల్ 04:** స్నేహశీలి సౌమ్యుడు,నక్కా అప్పలరాజు వ్యాపార రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.
కిర్లంపూడి మండలం జగపతినగరం నక్కా అప్పలరాజు స్వగృహంలో నూతన కోకో కోలా వైష్ణవి ఏజెన్సీ ప్రారంభోత్సవం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముద్రగడ గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి వైష్ణవి ఏజెన్సీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ, అప్పలరాజు వ్యాపార రంగంలో మరిన్ని విజయాలు అందుకోవాలని, సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోకోకోలా అసిస్టెంట్ సేల్స్ మేనేజర్, బి అప్పన్నదొర,



సేల్స్ ఎగ్జిక్యూటివ్ లు, జి సుబ్రహ్మణ్యం,ఆర్ మణికంఠ, జగపతినగరం మాజీ సర్పంచ్ లు పెంటకోట నాగబాబు, కర్రి సూర్య కుమార్, కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి, కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు కుర్ల చినబాబు, టిడిపి నాయకులు తుమ్ కుమార్, కాళ్ళ వెంకటేష్, పెద్దలు ఆడారు సోమేశ్వరావు తూము చినబాబు, శరకణం భద్రం, లంక మూర్తి, కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాలకు చెందిన పలువురు పెద్దలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని నక్కా అప్పలరాజు వ్యాపారాభివృద్ధి సాధించాలని ఆశీస్సులు అందజేశారు.

## ఆటిజం అవగాహనకు కేజీహెచ్‌లో వారోత్సవాల ముగింపు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 04 :**ప్రపంచ ఆటిజం అవగాహన వారోత్సవాల సందర్భంగా ఆంధ్ర మెడికల్ కాలేజ్/కింగ్ జార్జ్ హాస్పిటల్ పిల్లల విభాగం ఆధ్వర్యంలో మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించిన కార్యక్ర మాలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ రోజు జరిగిన ముగింపు కార్యక్రమం ఉత్సాహభ రితంగా జరిగింది.ఈ సందర్భంగా పిల్లల విభా గం ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా. బి.ఎ స్. చక్రవర్తి, ఏఎంసీ ప్రిన్సిపాల్ డా.కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి మాట్లాడుతూ ఆటిజం పై సమాజంలో అవగాహన పెంపొందించడంలో అందరూ చూ పిన సహకారం అభినందనీయమని తెలిపారు. ఫ్యాకల్టీ సభ్యులు, పీజీలు, యూజీలు, డీఈఐసీ సిబ్బంది, పోలీస్ విభాగం అందరికీ వారు కృత జ్ఞతలు తెలియజేశారు.వారంతా నిర్వహించిన కార్యక్రమాల్లో అవగాహన ర్యాలీలు, తల్లిదండ్రు లతో ప్రశ్నోత్తర సమావేశాలు, ఆటిజం పిల్లల ఆర్ట్ కార్యక్రమాలు, గ్రూప్ చర్చలు, అధ్యాపకుల ఉపన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాల ద్వారా ఆటిజం ప్రారంభ లక్ష ణాల గుర్తింపు, సరైన రిఫరల్ వ్యవస్థ, సమగ్ర వైద్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.
ముగింపు కార్యక్రమానికి ఇన్‌చార్జ్ కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. చంద్రశేఖర్ నాయుడు, జిహెచ్ఎంసీ సూపరింటెండెంట్ డా. కె.వి. రామి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. చంద్రశేఖర్ నాయుడు ఆటిజం పిల్లలకు బహు మతులు అందజేశారు. డా. కె.వి. రామిరెడ్డి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న యూజీలు, పీజీలకు ప్రతిభా పత్రాలు అందించారు.
కార్యక్రమంలో ప్రొఫెసర్లు డా. రత్నకుమారి, డా. చౌదరి బాబు, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సత్య కుమారి, డా. సునీల్, డా. గిరి దొర తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
పిల్లల విభాగం భవిష్యత్తులో కూడా ఆటిజంపై అవగాహన పెంపు, తొందరగా గుర్తింపు, సమగ్ర వైద్య సేవలందించడంలో కట్టుబడి పనిచేస్తా మని పేర్కొన్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడాలి




**పద్మనాభం, పెన్ పవర్, ఏప్రిల్ 04:** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని భక్తుల మనోభావాలను కాపాడా లని భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ ఇన్చార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమాన్ని శనివారం అనంత పద్మనాభ స్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న కుంతీ మాధవ స్వామి దేవాలయం పక్క రోడ్డుపై నిరసన కా ర్యక్రమాన్ని కార్యకర్తలతో చేశారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్గా కొనసాగుతున్న బి.ఆర్. నా యుడు ను వెంటనే పదం నుండి తొలగించాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వానికి విన్నవి చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవ డం పైన రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు దీనిలో భాగంగానే నియోజకవర్గంలో చేయడం జరిగిందని అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. భూ మండలంలో ప్రపం చ దేశాలలో కోట్లాదిమంది భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామికి ఉన్నా రని అటువంటి ఆలయానికి డిఆర్ నాయుడు ఆ సరి కాదని వెంటనే పదవి నుంచి తొలగిం చాలని లేని యెడల ఇంకా ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా భీమిలి పద్మ నాభం ఆనందపురం తగరపువలస మధుర వాడ వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తెలిపారు,

